సందడి సందడిగా ఓట్ల 'పండుగ'..!

ఓట్ల 'పండుగ' సందడి సందడిగా సాగింది. ఎక్కడెక్కడో ఉన్నవారంతా ఇళ్లకు చేరారు. అందరూ అన్ని పనులనూ పక్కకు పెట్టి, ఓటు వేయడం ఒక్కటే తప్పనిసరిగా నెరవేర్చాల్సిన 'బాధ్యత'గా భావించారు.. నెరవేర్చారు. తొలి సారి ఓటరు జాబితాలో చేరిన యువతీయువకులైతే.. ఉత్సాహంగా ఓట్లు వేశారు. వయోభారం, శారీరక సమస్యల కారణంగా ఎన్నడూ ఇళ్లు విడిచి బయటకు రాని వృద్ధులు, వికలాంగులు కూడా ఓపిక తెచ్చుకుని, పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చారు. ఇలా ఓటర్లంతా.. బూత్‌ల వద్ద ఎండను, ఉక్కపోతను తట్టుకుని ఓపిగ్గా క్యూలో నిల్చున్నారు. ఇలా, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓట్ల పండుగ రోజున ఓటర్లంతా సందడి సందడిగా, సంతోషంగా కనిపించారు..!

జిల్లాలోని పోలింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బందోబస్తును పోలీస్ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని గండుగులపల్లిలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, నాయుడుపేటలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, మందలపల్లిలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఓటు వేశారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, టేకులపల్లిలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ ఓటు వేశారు. పోలింగ్ తీరును బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ పరిశీలించారు. భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ జడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజ్ పరిశీలించారు. ప్రభుత్వ బీఈడీ కళాశాల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఓటు వేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చర్ల మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఓఎస్డీ సాయిమనోమనోహర్, ఏఎస్పీ పంకజ్ పరితోజ్ పరిశీలించారు. మణుగూరు పట్టణం, మండలంలో ఎన్నికల సరళిని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్/ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, బందోబస్తును మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పరిశీలించారు. సమితిసింగారంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఓటు వేశారు. కరకగూడెం మండలంలోని సమత్‌భట్టుపల్లిలోని కుర్నవల్లిలో మాజీ ఎమ్మెల్యే రేగా ఓటు వేశారు.

ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉద్యోగి గుండెపోటుతో మృతిచెందగా.. ఓటు హక్కు వినియోగించుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న ఓటరు అస్వస్థతతో మృతిచెందాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఖమ్మం నగరానికి చెందిన పోలూరి శ్రీకృష్ణ(50) భద్రాద్రి కొత్తగూడెంలోని జడ్పీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. ఎన్నికల విధుల్లో భాగంగా అశ్వారావుపేట పట్టణం పేరాయగూడెం పంచాయతీ నెహ్రూనగర్ పాఠశాల(పోలింగ్ బూత్ నం.165)లో అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్(ఏపీవో)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఉదయం 9.45 గంటలకు ఛాతీలో నొప్పి రావడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. వైద్యులు శ్రీకృష్ణకు ప్రథమ చికిత్స, సీపీఆర్ చేసినా ఫలితం లేకపోవడంతో మృతిచెందాడు. అలాగే మండలంలోని వేదాంతపురామానికి చెందిన కాళీ నాగేశ్వరరావు(58) ఓటు వేయడానికి వస్తూ ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలి మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

– నెట్‌వర్క్

దమ్మపేట : ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

మణుగూరు టౌన్: ఓటు వేసిన ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

లక్ష్మీదేవిపల్లి : రామచంద్ర డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో ఓటేసిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్

దమ్మపేట: ఓటు వేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చుంచుపల్లి : విద్యానగర్‌కాలనీ పోలింగ్‌కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కూనంనేని

చండ్రుగొండ: దామరచర్లలో క్యూలో నిలబడలేక కూర్చున్న మహిళలు

గుండాల: పెద్దతోగులో ఓటు వేయబోమని రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు

చర్ల: ఈవీఎంల తరలింపులో ఏఎస్పీ పరితోశ్ పంకజ్

కొత్తగూడెం అర్బన్ : ఓటుహక్కును వినియోగించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి దంపతులు

పాల్వంచ : తొలిసారి ఓటు వేసిన అన్నాచెల్లెలు

లక్ష్మీదేవిపల్లి : ఓటు వేసినట్లు చూపుతున్న రాఘవ, తదితరులు

భద్రాచలం: ఓటు వేసేందుకు వచ్చిన శతాధిక వృద్ధ అంధురాలు

పర్ణశాల: ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామమైన పైడిగూడెంలో బారులు తీరిన ఓటర్లు

మణుగూరు టౌన్: ఓటు వేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పాల్వంచరూరల్ : ఈవీఎం మొరాయించడంతో సూరారంలో ఓటర్ల నిరీక్షణ

టేకులపల్లి: ఓటు వేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, కుటుంబీకులు

ప్లస్-2లో 'హార్వెస్ట్' ప్రభంజనం

ప్రతిభ కనబర్చిన హార్వెస్ట్ విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 13: సీబీఎస్ఈ సోమవారం ప్రకటించిన ప్లస్ 2 (12వ తరగతి) ఫలితాల్లో నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. జిష్ణుష్ కృష్ణప్రసాద్ 495 మార్కులు, రాజ్‌వర్ధన్ 494, సాయి సుజయ్ 485, పునీత్ 481, జశ్వంత్ 480, లిఖిత్ సాయి 475, ప్రణయ్‌సంజన్ 470 మార్కులు సాధించినట్లు వివరించారు. 450కి పైగా 26 మంది, 400కి పైగా 83 మంది సాధించినట్లు చెప్పారు. 225 మంది పరీక్షలకు హాజర్వగా నూరుశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి అభినందించారు.

14 మంది మావోయిస్టుల అరెస్టు

కొత్తగూడెం క్రైం, మే 13 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరుగుతున్న నక్సల్స్ నిర్మూలన ఆపరేషన్స్‌లో భాగంగా బీజాపూర్ పోలీసులు 14 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లా రిజర్వు గార్డు(డీఆర్‌జీ), గంగలూరు పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించారు. ఈ క్రమంలో జవాన్లు 14మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలు, ఆయుధ, వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనపరుచుకున్నారు. వీరంతా భద్రతా బలగాలను టార్గెట్ చేస్తూ మందుపాతర పేల్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అరెస్ట్ అయిన మావోయిస్టులు ఆ పార్టీ గంగలూరు ఏరియా కమిటీ సభ్యులు, మిలటరీ 2వ నెంబర్ కంపెనీకి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. సదరు 14మందిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం తరలించినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ఇందులో 12 మందిపై రూ.41 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసు అధికారులు ధ్రువీకరించారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ప్రియాంక ఆల

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, మే 13 (నమస్తే తెలంగాణ): జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ, సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ మహిళా పోలింగ్ కేంద్రాన్ని, సింగరేణి మహిళా కళాశాలలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి.. పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం పాల్వంచ సిల్ క్యాంపస్ నవభారత్ ఎదుట ఉన్న 72వ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఐడీవోసీలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

మూడోసారి గెలిచేది నామానే..

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

జూలూరుపాడు/చుంచుపల్లి, మే 13 : ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు ఏకపక్షంగానే ఉంటుందని, మూడోసారి ఎంపీగా గెలిచి పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించనున్నారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు యల్లంకి సత్యనారాయణ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలవబోతున్నదని, వచ్చే నెల 4న రాష్ట్రమంతా గులాబీమయం అవుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం వద్దకు స్థానిక నాయకులతో వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. చుంచుపల్లి మండలంలోని రామాంజనేయకాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సోమవారం సందర్శించారు.

నాయకులు కార్యకర్తలతో పోలింగ్ సరళిపై మాట్లాడుతున్న వద్దిరాజు రవిచంద్ర

నా ఓటు వేరే వాళ్లు ఎలా వేస్తారు?

అధికారులను నిలదీసిన ఓటరు

పాల్వంచ, మే 13 : పట్టణంలోని బొల్లోరిగూడెం ఉన్నత పాఠశాలలో ఒకరి ఓటుకు బదులు మరొకరు ఓటు వేశారు. పట్టణానికి చెందిన ఆకుల ఆనంద్ బొల్లోరిగూడెం పాఠశాల 42వ పోలింగ్ బూత్‌లో ఉదయం 9 గంటలకు రాగా అప్పటికే ఒక వ్యక్తి ఆయన పేరుమీదనే ఓటు వేసి వెళ్లిపోయారు. దీంతో నిర్ఘాంతపోయిన ఆనంద్ సంబంధిత అధికారులపై విరుచుకుపడ్డారు. ఎట్టకేలకు ఆనంద్‌ను ఓటు వేయించి బయటికి పంపించగా అక్కడే ఉన్న పోలింగ్ అధికారి(పాల్వంచ మున్సిపల్ టీపీవో)కి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వెంటనే పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి పోలింగ్ సిబ్బందితో ఓటు వేసిన వ్యక్తి ఎవరా అని సీసీ కెమెరాలో గుర్తించారు. ప్రసాద్ అనే వ్యక్తి ఓటు వేసి వెళ్లినట్లు గుర్తించారు. ఓటరు లిస్టును పర్యవేక్షించాల్సిన సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

అధికారులను నిలదీస్తున్న ఆకుల ఆనంద్

ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

పాల్వంచ రూరల్, మే 13: ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన ఘటన పాల్వంచ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వేపలగడ్డకు చెందిన షేక్ సమీర్, మడకం సతీశ్ ఇద్దరు స్నేహితులు. కొత్తగూడెం నుంచి సోమవారం సాయంత్రం వేపలగడ్డకు ద్విచక్రవాహనంపై వస్తున్నారు. జగన్నాధపురం శివారులో రెండు ఎద్దులు రోడ్డుపై పోట్లాడుకుంటున్నాయి. వాటిని తప్పించబోయే క్రమంలో వాహనం అదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో సమీర్ అక్కడికక్కడే మృతిచెందాడు. సతీశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. సమీర్ మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి తరలించగా సతీశ్‌కు చికిత్స అందిస్తున్నారు. సమీర్ తండ్రి మహమ్మద్ ఫిర్యాదుతో పాల్వంచరూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 52 మంది

నల్లగొండ, మే 13 : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 69 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా.. అందులో ఈ నెల 10న ఆరు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. సోమవారం 11 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నల్లగొండ కలెక్టరేట్‌లోని శాసనమండలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌కు అభ్యర్థులు తమ నామినేషన్ల ఉపసంహరణ పత్రాలను సమర్పించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలల సత్తా

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 13: సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)కు సంబంధించిన టెన్త్ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని ప్రైవేట్ స్కూల్స్ అత్యధిక మార్కులతో అదరగొట్టాయి. గతంలో కంటే ఎక్కువ మంది ఉత్తీర్ణత శాతాన్ని సాధించడంతో పాఠశాలల్లో సంబురాలు అంబరాన్నంటాయి.

హార్వెస్ట్ విజయదుందుభి

ప్రతిభ చూపిన విద్యార్థులతో హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం

నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో నూరుశాతం ఫలితాలతో పాటు అత్యధిక మందికి అత్యధిక ఉత్తీర్ణతతో రాణించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. పీ అన్విదారెడ్డి 493 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు వివరించారు. పార్థవి–488, ధాత్రిజ–487, పణ్వక్‌చౌదరి–486, ఆశ్రితా, సాయిఅక్షిత్–485, అనన్య–483, హర్షిత్, లక్షిత–481 మార్కులతో పాటు 450కి పైగా 58 మంది, 267 మంది నూరుశాతం ఫలితాలతో పాటు 400 మార్కులపైన 138 మంది సాధించినట్లు వివరించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి అభినందించారు.

శ్రీచైతన్య జయకేతనం

ప్రతిభ చూపిన విద్యార్థులతో శ్రీచైతన్య మేనేజ్‌మెంట్ టీం

సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు టాప్ మార్కులతో సత్తా చాటినట్లు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టర్ సాయి గీతిక తెలిపారు. 500 మార్కులకు మనోన్మయి–491 మార్కులు, తన్మయి–483, నిఖిత–483, కీర్తి–481, వర్షిత్–480, సన్షిత–479 మార్కులు సాధించారు. 120 మందికి ఏ–1 గ్రేడులు, 450కి పైగా 30 మంది, నూరుశాతం ఫలితాలతో రాణించి ప్రభంజనం సృష్టించారని పేర్కొన్నారు. విజయాలను సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను ఏజీఎం చేతన్ మాధుర్, కృష్ణారావు, శర్మ, నాగప్రవీణ, సురేష్ తదితరులు అభినందించారు.

వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

వైరా టౌన్, మే 13: సీబీఎస్ఈ పది, పన్నెండు తరగతుల ఫలితాల్లో వైరా న్యూ లిటిల్‌ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ పీ భూమేష్‌రావు అభినందించారు. 12వ తరగతి ఫలితాల్లో మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 65 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో, ఒక విద్యార్థి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. 500 మార్కులకు గాను కుర్రా స్వాతి 482 మార్కులు (97 శాతం) సాధించి మొదటి స్థానంలో నిలిచింది. కొప్పురావూరి తేజస్విని 95 శాతం, పిల్లలమర్రి జ్ఞానప్రద్యుమ్న 94 శాతం, బీరెల్లి వెంకటకృష్ణ 93 శాతం, వడ్డే శ్రీముఖి 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులకు గాను తేజ్‌చరణ్ 488 మార్కులతో 98 శాతం, కే.ఈశ్వర్ 96 శాతం, భూక్యా ఠాగూర్ 95 శాతం, ఏ.హన్సిక 95 శాతం, వై తోషిని శ్రీలక్ష్మి 94 శాతం, టీ వివేక్‌నందు 94 శాతం, బీ సాయిచరిత 94శాతం, టీ కీర్తన, జీ స్వేచ్ఛ, సీహెచ్ యజ్ఞ త్రివేణి, చావా సాయికృష్ణ 92 శాతం, యు అక్షరసిరి, డీ ఉజ్వల్ చౌదరి, ఎ గౌతమ్‌కుమార్ 91శాతం, ఎస్.శ్రీజ, జే వివేక్, ఎ సాయి ఉజ్వల్ 90 శాతం సాధించినట్లు వివరించారు. విద్యార్థులను కరస్పాండెంట్ భూమేష్‌రావు, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, నర్సింహారావు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో న్యూ లిటిల్‌ఫ్లవర్స్ స్కూల్ బాధ్యులు

బ్లూమింగ్ మైండ్స్ ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న బ్లూమింగ్ మైండ్స్ టీం

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ పైడిమర్ల అశోక్‌రెడ్డి తెలిపారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని, ఎన్.జయశ్రీ–486, కె.రోహిత్–485, పి.పూజ–483, టి.వర్షిత–483, ఎ.రోహిత–478, బి.మహి–475 మార్కులతో రాణించారన్నారు. 455కిపైగా 11మంది, 446కిపైగా 13మంది, 437కిపైగా 15మంది సాధించినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ప్రణాళిక, అంకితభావం, క్రమశిక్షణ ఇలా ప్రతి అంశంలో విద్యార్థులను తీర్చిదిద్దడంతో అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను చైర్మన్ బి.సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డి.ప్రసాద్ అభినందించారు.

శ్రీవిద్యాస్ అభ్యాసన విజయభేరి

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీవిద్యాస్ అభ్యాసన బాధ్యులు

ఖమ్మం నగరంలోని శ్రీవిద్యాస్ అభ్యాసన స్కూల్ విద్యార్థులు సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభతో విజయభేరి మోగించారని డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, గొల్లపూడి రాంప్రసాద్, ఎం.చైతన్యకృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన కార్తికారెడ్డి–426, రామానుజపార్థ–413, సుశాంత్–398, యోగేష్–386, మేఘచంద్ర–384, రవితేజ–377, సాయి శ్రీనాథ్–372, అబీద్–367, సాహతి–362 మార్కులతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. 80శాతం మంది విద్యార్థులు 75శాతంకిపైగా మార్కులు సాధించారన్నారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలతో సత్తాచాటారని తెలిపారు.